నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం, 04 ఫిబ్రవరి, 2024
పేజీలు - 4

## ఆనాడు హిమాన్సుకు ఏ హొదా ఉంది?



- ఏ హొదాలో పట్టు వస్త్రాలు సమర్పించారు?
- లిక్కర్ రాణి కవిత మాట్లాడితే ప్రజలు నవ్వుతారు
- గత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కబ్జాలకే పరిమితం
- ఎమ్మెల్సీ కవితపై మంత్రి కొండా సురేఖ ఫైర్

వివరాలు 2లో




- సెలవు పెట్టిన సంగతి సంబంధిత హెడ్మాస్టర్, టీచర్‌కు తెలియనే తెలియదు....
- ఒకే గదిలో 1 నుండి 5 వరకు విద్యార్థులకు పాఠాలు
- ప్రభుత్వ బడులపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలి....?
- ఉడిమిళ్ళ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తీరు....
- అధికారుల పర్యవేక్షణ లోపమే అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు...

# నెలరోజులైనా.. నో హాజరు

ప్రభుత్వ బడులంటే తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పరిధిలోని ఉడిమిళ్ళ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత నెల రోజుల నుండి లీవ్ లెటర్ ఇవ్వకుండా ఉండడంతో పాటు స్కూల్ కు రాకుండా ఎక్కడ ఉన్నారో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, తోటి టీచర్ కూడా తెలియని పరిస్థితి...? ఇట్టి విషయంపై శనివారం నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక పాఠశాలలను సందర్శించగా ఉండే విషయం వెలుగులోకి వచ్చింది.

*- ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్*

వివరాలు 2లో




# ఘనంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి జన్మదిన వేడుకలు

పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది

*- తొర్రూర్/పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)*

2లో

# నెల రోజులైనా నో హాజరు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ చారకొండ వెంకటేష్ ఫిబ్రవరి 3:** ప్రభుత్వ బడులంటే తల్లిదండ్రులు తమ పిల్లలను పంపించేందుకు వెనుకడుగు వేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పదర మండల పరిధిలోని ఉడిమిళ్ళ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత నెల రోజుల నుండి లీవ్ లెటర్ ఇవ్వకుండా ఉండడంతో పాటు స్కూల్ కు రాకుండా ఎక్కడ ఉన్నారో సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్, తోటి టీచర్ కూడా తెలియని పరిస్థితి...? ఇట్టి విషయంపై శనివారం నీటి ఫోకస్ న్యూస్ దినపత్రిక పాఠశాలలను సందర్శించగా ఉండే విషయం వెలుగులోకి వచ్చింది. పోయిన ఏడాది జూన్ మాసంలో జ్యోతి ఉపాధ్యాయురాలు మెటర్నల్లి (ప్రసూతి) మెడికల్ లీవ్ డిసెంబర్ 30 వరకు పెట్టుకోవడం జరిగింది. తిరిగి 02 - 01 - 24 తేదీన రీజైనింగ్ కావడం జరిగింది. ఆ రోజు నుండి నేటి వరకు ప్రభుత్వ బడికి రాలేదు. ఇట్టి విషయంపై సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కు ఫోన్ లో వివరణ కోరడం జరిగింది.

**స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వివరణ....**

గత నెల రోజుల నుండి ప్రభుత్వం బడికి హాజరుకాని ఉపాధ్యాయురాలు జ్యోతి మాకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాలలో జైనింగ్ అయినట్టుగా అయ్యి మళ్లీ విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. నాకు కనీసం ఒక్క లీవ్ లెటర్ కూడా ఇవ్వలేదని స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ అంజనమ్మ ఫోకస్ న్యూస్ తో తెలిపారు. టీచర్ ఉన్నారో లేరో కూడా మా దృష్టికి రాలేదని స్పష్టంగా ఫోన్ ద్వారా తెలిపారు.

**ఎంఈఓ వివరణ......**

ఉడిమిళ్ళ ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా కొనసాగుతున్న జ్యోతి జనవరి 6వ. తేదీన లీవ్ లెటర్ రాసి ఇచ్చారని తెలిపారు. ఇట్టి విషయం సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కు సమాచారం తెలిపాలని ఆ టీచర్కు తెలపడం జరిగిందని ఎంఈఓ బాలకిషన్ అన్నారు. సంబంధిత అధికారికి చెప్పకపోవడం ఉపాధ్యాయురాలు తప్పిదమేనని వివరణ ఇచ్చారు.

**ఒకే గదిలో విద్యార్థులకు విద్యా బోధన.....**

అచ్చంపేట నియోజకవర్గం లోని ఎక్కడ చూసినా ప్రధానంగా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఒకే తరగతి గదిలో కూర్చోబెట్టి విద్య బోధన చేపడుతున్నారు. విద్యార్థి నైపుణ్యతను బట్టి విద్య అందించవలసిన ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరిని ఒకే చోట కూర్చోబెట్టి విద్యను అందించడంపై సంబంధిత అధికారులు పర్యవేక్షణనే కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. క్లాసులవారిగా కూర్చోబెట్టి విద్యార్థులకు చదువు చెప్పినట్లయితే భవిష్యత్తులో మంచి ప్రయోజకులుగా ఎదుగుతారని పలువురు అంటున్నారు.

-.... ప్రభుత్వ బడులపై సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తీరాలి..... విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపణలు.... ప్రభుత్వ బడులు రోజురోజుకు కుంటుపడి పోతున్నాయని, అందుకు సంబంధిత ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమే దీనికి అంతటికి కారణమని విద్యార్థి, విద్యార్థినిల తల్లిదండ్రులు, గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో విద్యావ్యవస్థ పై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ బడులు సమయపాలనలో తెరిచి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ పట్టణ ప్రాంతాలకు పరిమితమై తమ ఇష్టానుసారంగా బడులకు వచ్చి వెళ్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ బడులకు ఎగనామం పెట్టిన ఉపాధ్యాయులపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకుంటే విద్యా వ్యవస్థ పటిష్ట పడే అవకాశం ఉందని పలువురు కోరుతున్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు

**తొర్రూర్/పాలకుర్తి(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 03:** పాలకుర్తి ఎమ్మెల్యే మామిండ్ల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇంచార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరు కావడం జరిగింది. అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో పాలకుర్తి చౌరస్తాలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమాలను వారు ప్రారంభించారు. అనంతరం వారు ముఖ్య నాయకులు , కార్యకర్తలతో కలిసి ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వీధి వ్యాపారులతో సరదాగా మాట్లాడి వారి వ్యాపార వివరాలు తెలుసుకొని వారు విక్రయిస్తున్న వస్తువులను కొనుక్కొని కొద్దిసేపు సందడి చేశారు. అక్కడున్న వారందరిని పలకరిస్తూ మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు కుమారస్వామి, భార్గవ్, యూత్ అధ్యక్షులు హరీష్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**తొర్రూరు పట్టణ కేంద్రంలో,..**

పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు అభిమానుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమాన్ని, అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించి అనాథ మైనారిటీ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాల వరప్రసాద్, చిన్నాల క్రిషన్ యాదవ్, తూనం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో తొర్రూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 113 మంది విద్యార్థులకు ఎస్ఎస్సి రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా యశస్విని రెడ్డి తండ్రి మామిడాల తిరుపతిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మదినాలు సామాజిక సేవా కార్యక్రమాలకు నందిగా మారడం గర్వకారణం అని తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా వేద విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం, మొక్కలు నాటడం, వంటి కార్యక్రమాలు చేపట్టడం సుమారు 500 మందికి అన్నదానం మంచి పరిణామం అని తెలిపారు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థుల అభ్యున్నతికి అందరూ పాటుపడాలని కోరారు . ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్. పి ఎస్ సి ఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ హనుమాన్ల నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పెదగాని సోమయ్య, హనుమాన్ల నరేందర్ రెడ్డి, విజయ పాల్ రెడ్డి, కొడకండ్ల మండల ఇన్చార్జ్ ప్రసాద రెడ్డి, అచ్చిరెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, దారావత్ సోమన్న. కాందాడి అశోక్ రెడ్డి, తాళ్లపెల్లి బిక్షం గౌడ్. జై రవి నాయక్, కొమురయ్య , బి వెంకన్న యాదవ్ , ధర్మారపు మహేందర్, ముద్దసాని సురేష్, రాజేష్ యాదవ్ , మహేష్ యాదవ్ , రాయిపెల్లి రాజు , శ్రీనివాస్ కాంగ్రెస్ మహిళామండలి అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత, నాయకులు సురేందర్ , మనోహర్.వెలుగు మహేశ్వరి. కందిమల్ల అనిత, తాటికాయల రాణి, సట్ల చంటి, రోహిత్ కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు

అభిమాని జాటోతు వెంకన్న ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అభిమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిల్లల మధ్య ప్రారంభించి యశస్విని రెడ్డి జన్మదినం సందర్భంగా పిల్లలందరికీ దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందుబాటులో లేకపోవడం వల్ల వచ్చే సంవత్సరం పెద్ద ఎత్తున నియోజక వర్గ వ్యాప్తంగా వారి జన్మదిన వేడుకలు జరుపుకుందామని అన్నారు.పిల్లల మధ్య ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**తొర్రూర్ పట్టణ కేంద్రంలో..**

ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలను ఝాన్సీ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని విశ్రాంతిభవనంలో ఎమ్మెల్యే రెడ్డి జన్మదిన వేడుకలను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమాలను ముఖ్యఅతిథిగా హాజరైన ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, విజయ పాల్ రెడ్డి, కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, శ్రావణ్ , కిషన్ యాదవ్, వరప్రసాద్, వార్డు కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, గజానంద్, భూసాని రాము, కో ఆప్షన్ సభ్యులు జలకం శ్రీనివాస్, బొమ్మన బోయిన వెంకన్న, జిలుకర సురేందర్, నడిగడ్డ మధు, కందిమల్ల అనిల్, తాటికాయల రాణి, రెడ్డబోయిన అశోక్, బచ్చలి లక్ష్మణ్, బచ్చలి యాకూబ్, బచ్చలి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు హిమాన్షుకు ఏ హొదా ఉంది?

**వరంగల్ (నేటి ఫోకస్ న్యూస్) ఫిబ్రవరి 03:** ప్రియాంక గాంధీతో రెండు గ్యారెంటీలు ఏ విధంగా అమలు చేస్తారని ప్రశ్నిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. ఆనాడు కేసీఆర్ మనుమడైన హిమాన్షు ఏ హొదాలో రాముల వారికి పట్టువస్త్రాలు సమర్పించారో చెప్పాలని రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గతంలో అమెరికాలో అంట్లు తోముకునే మీరు మాట్లాడుతారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'లిక్కర్ రాణి.. నువ్వు మాట్లాడితే ప్రజలు నవ్వుతారు' అని ఎద్దేవా చేశారు. గ్రేటర్ వరంగల్లో పలు అభివృద్ధి పనులపై శనివారం సమీక్షా సమావేశంలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ అనంతరం మీడియాతో మాట్లాడారు. మంత్రితో పాటు వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. తమను విమర్శించే ముందు మీ వీపులను చూసుకోవాలని కవితకు సురేఖ హితవు పలికారు. తమను విమర్శించే అర్హత కవితకు లేదని అన్నారు. కవితకు దమ్ముంటే నిజామాబాద్లో మళ్లీ పోటీ చేసి గెలవాలని సవాలు విసిరారు. జ్యోతిరావు పూలే గురించి కవిత మాట్లాడటాన్ని సురేఖ ప్రస్తావిస్తూ.. తొమ్మిదిన్నరేళ్లుగా లేని ప్రేమ ఇప్పుడే వచ్చిందా? అని ప్రశ్నించారు.



**గత ఎమ్మెల్యేలు కబ్జాలకే పరిమితం**

గతంలో బీఆరెస్ ఎమ్మెల్యలు కబ్జాలకు, రౌడీయిజానికే పరిమితం అయ్యారని మంత్రి సురేఖ విమర్శించారు. గతంలో ఎమ్మెల్యే నిధులను కూడా వాడుకోలేక పోయారని, సీఎంఎఫ్, సీడీఫ్‌లను కూడా వినియోగించుకోలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్‌పై సవతి తల్లి ప్రేమను చూపుతున్నదని మంత్రి విమర్శించారు. ఇక గత వరంగల్ ఎమ్మెల్యే రూ.3 కోట్ల నిధులు కూడా వాడుకోలేదని ఎద్దేవా చేశారు. వరంగల్‌ను రెండో అతి పెద్ద సిటీగా తయారు చేస్తామని, వర్ధన్నపేటలో నూతనంగా క్రీడలకు గ్రౌండ్‌ను నిర్మిస్తామని చెప్పారు. వరంగల్ బస్టాండ్‌ను కొత్తగా నిర్మిస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసే విధంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

# శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికులం అన్యూవల్ జోన్ స్పోర్ట్స్ మీట్



**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 3 :** మిర్యాలగూడ హౌసింగ్ బోర్డు క్లీయో స్పోర్ట్స్ నందు నిర్వహించిన శ్రీ చైతన్య స్కూల్ టెక్నో కరికులం అన్యూవల్ జోన్ స్పోర్ట్స్ మీట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు నిత్యం క్లాస్ లు చెప్పడం ద్వారా మానసికంగా వత్తిడికి లోనవుతూ ఉంటారు. అప్పుడప్పుడు ఈలాంటి స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గి మానసిక వికాసానికి దోహద పడుతుంది అని స్కూల్ యాజమాన్యం మిర్యాలగూడ బ్రాంచ్ ప్రిన్సిపల్ సుజితని అభినందించారు. అలాగే నేను నా మిర్యాలగూడ అనే నినాదంతో అందరం కలిసి గట్టుగా పనిచేయాలని, మన మిర్యాలగూడ నీ ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు జనాదరణ ఓర్వలేకనే కవిత విమర్శలు





- మేడారం జాతర పనులు గడువులోగా పూర్తి చేయాలి..
- మంత్రి సీతక్క



**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 03:** కాంగ్రెస్ పార్టీకి వస్తున్న జనాదరణ చూసి ఓర్వలేకనే బీఆరెస్ ఎమ్మెల్సీ కవిత సహా ఆ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. ఈ నెల 21నుంచి మేడారం జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆమె శనివారం అక్కడికి చేరుకుని ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ రూ.500కే మహిళలకు గ్యాస్ సిలిండర్ స్కీమ్‌భు త్వరలోనే కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని కవిత తప్పుబట్టడంపై మండిపడ్డారు. దీనిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆరెస్ నేతలు ఆరోపిస్తున్నట్లుగా ఇంద్రవెల్లి సభను ప్రభుత్వ నిధులతో నిర్వహించలేదని సీతక్క స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిధులతోనే ఇంద్రవెల్లి సభను నిర్వహించామన్నారు. బీఆరెస్ మాదిరిగా పార్టీ కార్యక్రమాలకు ప్రజా ధనం దుర్వినియోగం చేయలేదని కౌంటర్ ఇచ్చారు. ప్రియాంక గాంధీ గురించి మాట్లాడే అర్హత కవితకు లేదని, ప్రియాంక గాంధీ కాలి గోటికి కూడా కవిత సరిపోదని సీతక్క మాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలుస్తామని బీఆరెస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని సీతక్క మండిపడ్డారు. అంతకుముందు మేడారం మహాజాతర పనులను పరిశీలించిన సీతక్క కొండాయి గ్రామంలోని గోవిందరాజులు, నాగులమ్మ , సారలమ్మలను దర్శించుకున్నారు. దొడ్ల వద్ద జంపన్నవాగుపై కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. గత సంవత్సరం వరదలకు గోవిందరాజులు, సారలమ్మ, నాగులమ్మ ఆలయ ప్రాంతాలు కొట్టుకుపోగా వాటి మరమ్మత్తులకు బడ్జెట్ రిలీజ్ చేశామన్నారు. జాతర పనుల బిల్లులు ఇవ్వడంలో గత ప్రభుత్వం ఇబ్బందులు పెట్టిందన్నారు. పాత బిల్లులు రాలేదని కాంట్రాక్టర్లు ప్రస్తుత జాతర పనులను ఆపితే ఊరుకునేది లేదన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఫారెస్ట్ అనుమతులు లేకపోవడంతో



కొన్ని రోడ్ల నిర్మాణాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. మరో నాలుగు రోజుల్లో అన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తవుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## బీ.సీ కులగణనపై బీ.జే.పీ వైఖరి వెల్లడించాలి : జాజుల లింగంగౌడ్

**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 3 :** మరో రెండు నెలల్లో దేశవ్యాప్తంగా పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఇప్పటికే జాతీయ పార్టీలైన కాంగ్రెస్ తో సహా 22 రాజకీయ పార్టీలు తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడుతామని స్పష్టం చేశాయని కానీ ఇప్పటివరకు జాతీయ పార్టీ ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్నటువంటి బి.జె.పి పార్టీ మాత్రం సమగ్ర కులగణనపై ఇంతవరకు తమ వైఖరి వెల్లడించకుండా బీ.సీ లపై వివక్షత చూపిస్తుందని బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఫిబ్రవరి 8,9వ తేదీన చేపట్టనున్న బీ.సీ ల చలో ఢిల్లీ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు జాతి జనగణనలో సమగ్ర కులగణను చేపట్టాలని ఇప్పటికే బేషరతుగా మద్దతు తెలపడమే కాకుండా తమ పార్టీల్లో తీర్మానం చేసి ఎన్నికల తమ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా చేర్చడం జరిగిందని ఆయన అన్నారు. కానీ ఒక్క బీ.జే.పీ పార్టీ మాత్రమే బీ.సీ కులగణనపై నోరు ఎత్తకుండా బీ.సీ ల ఓట్లతోటి మూడోసారి అధికారంలోకి రావాలి చూస్తుందని ఆయన అన్నారు. బీ.సీ లకు రాముడు ఎంత ముఖ్యమో బీ.సీ కులగననను కూడా అంతే ముఖ్యమన్నారు. ఇంటింటికి తిరిగి బీ.సీ కులగణను చేపట్టాలని ఒక వైపు బీ.సీ లు కోరుతుంటే ఇంటింటికి తిరిగి అక్షింతలు పంపించి ఓట్లు అడగాలని చూస్తుందని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. బీ.సీ లకు



అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బి.జె.పి ఏ ఒక్క మేలు చేయకుండా బీసీల ఓట్లను ఎలా అడుగుతుందని బీ.సీ ల ఓట్లు అడిగే నైతికత బి.జె.పి కోల్పోయిందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా బి.జె.పి ప్రభుత్వం సమగ్ర కులగణనపై తమ రాజకీయ విధానాన్ని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 8న ఢిల్లీలోని పార్లమెంట్ వద్ద బీ.సీ ల ధర్నా 9వ తేదీన అఖిలభారత జాతీయ ఓ.బీ.సీ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి, భూపతి నరేష్, కుమ్మరికుంట్ల సుధాకర్, రాంబాబు యాదవ్, గోపి, వంశీ, శివ, మురళి, రవితేజ, సందీప్, నాగరాజు, శ్రీను, వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కినేని సుధీర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఇరుగు జానేష్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 03:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల్లో పోటీలో ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా ఎంపీ అభ్యర్థులుగా లక్కినేని సుధీర్ బాబు సేలం చెన్నారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజశేఖర్ రెడ్డి అభిమానులు జగనన్న అనుచరులు ఈ తెలంగాణ



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులుగా బరిలో ఉన్నారు.ఈ తెలంగాణ రాష్ట్ర ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగన్ అన్న రాజన్న అభిమానులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాజన్న రాజ్యం కావాలని కావాలంటే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపించాలని కోరుకుంటున్నాం.

## జోయాలుక్కాస్ బంగారు ఆభరణాల షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే



**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ :** డాక్టర్ ఏఎస్ రావు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జోయాలుక్కాస్ బంగారు ఆభరణాల షాపును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి , డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి , మరియు యజమాన్యం తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన భాగం నాగేశ్వరరావు



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 03:** హైదరాబాదులో మినిస్టర్స్ క్వార్టర్స్ లో రెవెన్యూ శాఖ మాత్యులు గృహ నిర్మాణ శాఖామాత్యులు అయిన శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలవటం జరిగినది.గోవిందాపురం ఏ ఆలపాడు మరియు మోటమర్రి రెవిన్యూ గ్రామాల పరిధిలో కల మూడవ రైల్వే లైను విస్తరణలో భాగంగా రైతులకు అందవలసిన నష్టపరిహారము పూర్తిగా అందలేదని మంత్రిగారి దృష్టికి తీసుకురాగా వెంటనే ఖమ్మం ఆర్డీఓకి ఫోన్ చేసి రైతులకు అందవలసిన నష్టపరిహారాన్ని త్వరగా అందచేయాలని ఆదేశించినారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు బండి రామారావు ఒక్కంతుల తిరుపతిరావు మరియు మరీదు వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## గత రెండేండ్లుగా మూతపడిన మడికొండ గ్రంథాలయాన్ని

# పునరుద్ధరించాలి

- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పౌర స్పందన వేదిక



**హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 03:** పుస్తకాలే మానవ మస్తిష్కాలను పదును పెడతాయన్న మేధావుల నినాదాలకు సార్థకత లేకుండా కల్పించకుండా ఉమ్మడి వరంగల్ జిల్లాల సమీప మండల కేంద్రాల్లోని గ్రంథాలయాలు గత రెండేండ్లుగా మూత పడి శిథిలావస్థకు చేరి నిర్వహణ అధ్వాన్నంగ మారినా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోక పోవడం తీవ్ర విచారకరమని శనివారం హన్మకొండ నక్కల గుట్టలోని ప్రజాకవి కాళోజీ నారాయణ రావు విగ్రహం ఎదుట పౌర స్పందన వేదిక అధ్యక్షుడు కరేటి శంకర్ రావు ప్రధాన కార్యదర్శి నిరసన ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వేదిక అధ్యక్షులు కరేటి శంకర్ రావు మాట్లాడుతూ... దీనికి ప్రత్యక్ష నిదర్శనం ప్రజాకవులుగ పేరొందిన ఇరువురు సోదరుల కాళోజీజన్మస్థలమైన మడికొండ గ్రామంలో ముప్పైండ్లకిందట ఏర్పడిన మండల గ్రంథాలయం రెండు సంవత్సరాలు మూత పడి గోడలు కూలి పోతున్నా కూడ నిర్లక్ష్యం వహించడంపై ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం పౌర స్పందన వేదిక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మడి కొండ గ్రంథాలయం తో పాటు జిల్లాలో ని మరో గీసుకొండ, మండల కేంద్ర గ్రంథాలయం వరంగల్ మహానగరంలోని రామన్న పేట గ్రంథాలయం జిల్లా గ్రంథాలయం సంస్థ నిర్వహణ కొరవడి మూసి వేయబడి కూలి పోతున్నాయని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,జిల్లా గ్రంథాలయ సంస్థ మేల్కొని జిల్లాలో మూసి వేయడ%శీ% శిథిలావస్థకు గురైన గ్రంథాలయన్నింటి పునరుద్ధరించి గ్రామాల్లోని విద్యార్థి , యువత ,పోటీ పరీక్షల మేథో వికాసానికి తోడ్పటూనందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూన్నామన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 03:** పట్టణం కేంద్రం లోని హరిపిరాల గ్రామం లో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓగా వెంకట వరప్రసాద్, హెచ్ఎంగా వర్ష, తదితర విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి లక్ష్యాలలో ఏర్పరచుకొని కష్టపడి చదవాలని తెలిపారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లో ఉందని, కష్టపడి చదివి సమాజంలో ఉన్నత పౌరులుగా ఎదగాలని తెలిపారు. చదువుకున్న పాఠశాలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మానంద రెడ్డి, చంద్రమౌళి, యాకస్వామి, పోలోజు శ్రీనివాస్, లింగమూర్తి, వీరేశం, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి








**నేటి ఫోకస్ న్యూస్ మిర్యాలగూడ ఫిబ్రవరి 3 :** మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం మీనా గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ శ్రీ,, బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన కాలేజీ యాజమాన్యాన్ని అభినందించారు. అలాగే విద్యార్థినీలతో మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో ముందుకు రావాలని, ఈ సమాజంలో మహిళలు రానించాలి అంటే విద్య చాలా ప్రధానమైనది అన్నారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.